## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా టీడీపీ నాయకులు సుధాకర్



శింగనమల, మే 1(అనంత ప్రభ)
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన టీడీపీ నాయకులు సుధాకర్ మరియు సచివాలయం సిబ్బంది

## శింగనమల మండల ఏంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఏంపీడీఓ భాస్కర్



శింగనమల, మే 1(అనంత ప్రభ)
శింగనమల మండల ఏంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఏంపీడీఓ భాస్కర్ని కలిసి శుభకాంక్షలు తెలియజేసిన కాంట్రాక్టర్ దండు సతీష్ రాయల్
ఈ కార్యక్రమం లో తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్,ఫీల్డ్ అసిస్టెంట్ కాయల మహేష్ యాదవ్ పాల్గొన్నారు

## రోగులను ఇబ్బందులకు గురిచేయడం తగదు: ఎస్ఎఫ్ఐ



ఆదోని, మే 1(అనంత ప్రభ)
ఆదోని ప్రభుత్వ యునాని ఆసుపత్రిలో ఇన్‌చార్జి వైద్యురాలు ఏ. ఐషా జాబీన్ రోగులకు మందులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, ఆమెపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ అజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన ఓ వికలాంగుడు మూడు రోజుల క్రితం ఆసుపత్రికి వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి బాధితులు మరెందరో ఉన్నారని, యునాని మందులు మంచి ఫలితాలు ఇస్తాయని నమ్మి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సేవలు అందడం లేదన్నారు. అక్కడి వైద్యులు తమ వద్ద ఉన్న కొంతమంది మందులు ఇచ్చి, మిగతావి అయిపోయాయని, ఇన్‌చార్జి వద్ద తీసుకోవాలని సూచిస్తున్నారని చెపా-ప్రరు. అయితే ఇన్‌చార్జి వైద్యురాలిని సంప్రదిస్తే, "నా కస్టడీలో ఉన్న మందులు నేను ఇవ్వను, మీరు చూపించుకున్న డాక్టర్ దగ్గరే తీసుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. బయట డాక్టర్లు కూడా చెప్పినా, ప్రభుత్వం సరఫరా చేసిన మందులు పేదలకు అందకుండా గడువు ముగుస్తున్నప్పటికీ వాటిని ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తాను వికలాంగుడినని చెప్పినా కనీస గౌరవం ఇవ్వలేదని బాధితుడు వాపోయాడని తెలిపారు. తనలాంటి అనేకమంది రోగులు మందులు అందక వెనుదిరుగుతున్నారని, ఇన్‌చార్జి వైద్యురాలి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి పేదలకు మందులు అందేలా చూడాలని జిల్లా వైద్యాధికారులను కోరారు.

## కొండే కంటి డికే హుస్సేన్ పీరా, కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరైన చమన్ సాబ్ తనయుడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉమర్





తాడిపత్రి , మే 1(అనంత ప్రభ)
నూర్ భాషా దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ కొండే కంటి డికే హుస్సేన్ పీరా, కుమారుడు వివాహ రిసెప్షన్ ఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉమర్ ముక్తార్
నూర్ భాషా సేవా సంఘం అనంతపురం జిల్లా మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ చమన్ సాబ్ గారి తనయుడు రాష్ట్ర కార్యదర్శి దూదేకుల ముద్దుబిడ్డ డాక్టర్ ఉమర్ ముక్తార్ గారికి అస్సలామ్ మలేకుం అని ప్రేమతో ఆలింగం చేసుకొని స్వాగతం పలికారు
నూర్ భాషా దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ కొండేగంటి హుస్సేన్ పిర, సోదరుడు గౌరవ అధ్యక్షులు ఆర్టిఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కొండెగంటి నబి రసూల్
ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల సేవ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సెక్రెటరీ ట్రెజరర్ గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు అందరూ పాల్గొన్నారు

## కార్మికుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి కార్మికులు నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి



శింగనమల, మే 1(అనంత ప్రభ)
140 వ మే డే (కార్మికుల దినోత్సవ )పండుగను సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆనంద్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి నారాయణస్వామి మాట్లాడుతూ మే డే కర్మకాండ కాదు అది ఒక మహత్తరమైన పోరాటానికి త్యాగానికి ఇంకా సాధించిన పని అంటే గౌరవానికి చిహ్నం. రోజుకు 8 గంటల పని విధానం సాధించుకోవడానికి కార్మికులు చేసిన ఉమ్మడి పోరాటం ఏ మే డే. 1886 మే నెలలో అమెరికా వ్యాప్తంగా వేలాదిమంది కార్మికులు14,16గంటల నుండి 8గంటల పని కోసం సమ్మె చేపట్టారు. మే 4వ తేదీన శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులపై దాడి చేశారు., కార్మికుల నాయకులను అరెస్టు చేశారు. రోజుకు 8 గంటల పని విధానం మాత్రమే ఉండాలని పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా కార్మికుల పోరాటానికి ప్రతిక అయ్యింది. కార్మికుల చేత ఎక్కువ గంటలు పనిచేసే లాభాలు తీసుకోవడం అప్పటి వారి పని, అది రాజకీయ కోరిక కాదు. కార్మికుల కష్టాన్ని వారు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేయడం వలన 8 గంటల పని విధానం కోసం కొంతమంది ప్రాణ త్యాగాల వల్ల సాధించడం జరిగిందని తెలిపారు. మేడే ఉత్సవాలను అంతర్జాతీయ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికులను కేంద్ర ప్రభుత్వం అనిచివేస్తుంది ప్రస్తుతం జరుగుతున్న పోరాటాలలో ఎలా అనిచి వేస్తున్నారో చూస్తూనే ఉన్నాం ప్రభుత్వం బహిరంగంగా ఉద్దేశ పూర్వకంగా ప్రవర్తిస్తున్నది మే డే కి ముందు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి బిజెపి నేత యోగి ఆదిత్యనాథ్ కార్మికులను తన మాటలతో హెచ్చరిస్తున్నారు. యోగి ప్రకటనలు కాదు ఇవి కార్మిక సంఘాల చట్టబద్ధతను న్యాయబద్ధతను ప్రశ్నార్థకరం చేస్తున్నాయి. కార్మికుల హక్కులను ప్రమాద సూచికలుగా చిత్రీకరిస్తున్నారు. ఈ పరిస్థితులలోనే కార్మికుల ధరలు పెరుగుదల వేతనాలు పెరగకుండా స్తంభించి పోవడం జీవన ప్రసిద్ధులు దిగజారడం లాంటివి ఎదుర్కోవాల్సి వస్తుంది. వంట గ్యాసు లాంటి నిత్యవసర సరుకుల కొరత కార్మికుల జీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ వారు చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన పోరాటానికి శ్రీకరం చుట్టాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల నాయకులు సుంకన్న సీనా చిన్న తిరుపతయ్య భాస్కర్ పెద్ద తిరుపతయ్య లక్ష్మీనారాయణ విజయ్ ఆనంద్ రామంజి హాజ్ బి తదితరులు పాల్గొన్నారు

## రోగులను ఇబ్బందులకు గురిచేయడం తగదు: ఎస్ఎఫ్ఐ

ఆదోని, మే 1(అనంత ప్రభ)
ఆదోని ప్రభుత్వ యునాని ఆసుపత్రిలో ఇన్‌చార్జి వైద్యురాలు ఏ. ఐషా జాబీన్ రోగులకు మందులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, ఆమెపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ అజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన ఓ వికలాంగుడు మూడు రోజుల క్రితం ఆసుపత్రికి వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి బాధితులు మరెందరో ఉన్నారని, యునాని మందులు మంచి ఫలితాలు ఇస్తాయని నమ్మి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సేవలు అందడం లేదన్నారు. అక్కడి వైద్యులు తమ వద్ద ఉన్న కొంతమంది మందులు ఇచ్చి, మిగతావి అయిపోయాయని, ఇన్‌చార్జి వద్ద తీసుకోవాలని సూచిస్తున్నారని చెప్పారు. అయితే ఇన్‌చార్జి వైద్యురాలిని సంప్రదిస్తే, "నా కస్టడీలో ఉన్న మందులు నేను ఇవ్వను, మీరు చూపించుకున్న డాక్టర్ దగ్గరే తీసుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. బయట డాక్టర్లు కూడా చెప్పినా, ప్రభుత్వం సరఫరా చేసిన మందులు పేదలకు అందకుండా గడువు ముగుస్తున్నప్పటికీ వాటిని ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తాను వికలాంగుడినని చెప్పినా కనీస గౌరవం ఇవ్వలేదని బాధితుడు వాపోయాడని తెలిపారు. తనలాంటి అనేకమంది రోగులు మందులు అందక వెనుదిరుగుతున్నారని, ఇన్‌చార్జి వైద్యురాలి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి పేదలకు మందులు అందేలా చూడాలని జిల్లా వైద్యాధికారులను కోరారు.



## పదో తరగతి ఫలితాలపై హర్షం -- విద్యార్థులకు అభినందనలు, తల్లిదండ్రులకు కీలక సూచనలు



ఆదోని, మే 1(అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు టిడిపి ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ అభినందనలు తెలిపారు. ఈ నెల ఏప్రిల్ 30న రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు విజయవంతంగా నిర్వహించి, ఫలితాలను సమర్థంగా ప్రకటించినందుకు ప్రభుత్వంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆదోనిలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని, ఐఏఎస్ కలెక్టర్లు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కృషికి సంబంధించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అనుత్తీర్ణులైన విద్యార్థులు నిరుత్సాహానికి లోనవకుండా ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఒక పరీక్షలో విఫలం కావడం అంతిమం కాదని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇంజినీర్లు, డాక్టర్లు కూడా ప్రారంభంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ, పిల్లలు ఫెయిల్ అయినప్పుడు వారిపై ఒత్తిడి చేయకుండా ప్రేమ, ఆప్యాయత, ధైర్యం నింపాలని కోరారు. అలాంటి సమయంలో పిల్లలు మానసికంగా బలహీనపడే అవకాశముందని, తల్లిదండ్రుల సహకారం వారికి అత్యంత అవసరమని తెలిపారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ వహించాలని సూచించారు. ప్రతి నెల స్కూల్‌కు వెళ్లి హెడ్మాస్టర్‌తో మాట్లాడి పిల్లల ప్రగతిని తెలుసుకోవాలని, అలా చేస్తే పిల్లల్లో బాధ్యత పెరుగుతుందని అన్నారు. అలాగే రాత్రిపూట మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నియంత్రించాలని, అవసరం లేని వాహనాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. తల్లిదండ్రులు కాస్త శ్రద్ధ పెట్టి పిల్లలను సరైన దారిలో నడిపిస్తే, వారు తప్పకుండా విజయాన్ని సాధిస్తారని గడ్డా ఫక్రుద్దీన్ ఆకాంక్షించారు

## ఆదోని భాష్యం, చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలి




ఆదోని, మే 1(అనంత ప్రభ)
విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పిడి ఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ భాష్యం, చైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం తీవ్రమైన ఉల్లంఘన అని తెలిపారు. ప్రభుత్వం సమ్మర్ హాలిడేస్‌ను అధికారికంగా ప్రకటించినప్పటికీ ఈ విద్యాసంస్థలు వచ్చే అకాడమిక్ ఇయర్‌కు సంబంధించిన అడ్మిషన్లు ముందుగానే చేపట్టడం అనైతిక చర్య అని విమర్శించారు. అంతేకాకుండా అక్కడ పనిచేస్తున్న టీచర్లపై సెలవు దినాల్లో కూడా అడ్మిషన్లు నిర్వహించాలంటూ ఒత్తిడి తీసుకురావడం చాలా సిగ్గుచేటు విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా ఈ విధంగా వ్యవహరించడం దుర్మార్గమైన పరిస్థితి అని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు అకస్మాత్తుగా ఈ విద్యాసంస్థలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు జైకృష్ణ, మహేష్, కిరణ్, పిడి ఎస్ఓ నాయకులు హరి, మోహన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి సమావేశం: ఐడి కార్డుల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి --- కూటమి ప్రభుత్వంపై పోరాటాలకు పిలుపు



ఆదోని, మే 1(అనంత ప్రభ)
వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ పరిశీలకులు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ మేనేజర్ కమిటీ సభ్యులు, టౌన్ కమిటీతో పాటు ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఐడి కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ప్రస్తుతం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా, వాటిని ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాబట్టి ఆ హామీలు పూర్తిగా అమలయ్యే వరకు ప్రజల్లో ఉండి పోరాటాలు కొనసాగించాలని, ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బి దేవా అశోక్, గోవిందరాజ్ యేసుబాబు, బాబా ఫఖ్రుద్దీన్, మహాదేవ్, సంబ, మణి, నాగరాజ్, మనంది, సందీప్ యాదవ్, ఫ్రాన్సిస్, సోమేష్ రెడ్డి, అనిల్ కుమార్, హరీష్, మంజు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పార్థసారథిపై బెదిరింపులు: చర్యలు తీసుకోవాలని డిమాండ్



ఆదోని, మే 1(అనంత ప్రభ)
ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై సోషల్ మీడియాలో దాడి చేసా-_మని బెదిరింపులకు పాల్పడిన వైసీపీ కార్యకర్తను తక్షణమే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. నూర్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై కర్నూలు జిల్లా ఎస్పీ, ఆదోని డీఎస్పీకి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
వివిధ అంశాల్లో ఎమ్మెల్యే పార్థసారధిని తాము వ్యతిరేకించినప్పటికీ, ఈ ఘటనలో మాత్రం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఎమ్మెల్యేకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.
అదేవిధంగా, తమ కార్యకర్త చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలను ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాదరెడ్డి, ఆయన కుమారుడు మనోజ్ రెడ్డి ఖండించాలని కోరారు. ఖండించకపోతే ఈ విద్వేషపూరిత వ్యాఖ్యలకు వారి మద్దతు ఉన్నట్లు ప్రజలు భావించే అవకాశం ఉందని అన్నారు.--- ఎ. నూర్ అహ్మద్
ఎం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి

## అనంతపురం ప్రతి వార్డులో పెన్సషన్ పండుగ.



అనంతపురం, మే 1(అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ నియోజికవర్గం లో 4వ డివిజన్,5వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ గారు , జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు గారు , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు , రాష్ట్ర కార్యదర్శి పోలన్నా గారితో కలిసి పాల్గొన్నాను! వృద్ధులకు పెన్షన్లు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో క్లస్టర్ రఘు గారు, కో క్లస్టర్ చంద్రమౌళి గారు, కో యూనిట్ శీనప్ప గారు, 4 వ డివిజన్ అనిల్ గారు , సీనియర్ నాయకులు బిల్డర్ రాము గారు పాల్గొన్నారు

## జనసేన నాయకులు ,అభిమానులు మధ్య ఘనంగా శ్రీ సాయి కృష్ణ పుట్టినరోజు రోజు కేక్ కటింగ్



అనంతపురం, మే 1(అనంత ప్రభ)
ఒకటావా డివిజన్ (ఎర్రనెలకొట్టాల ). నందు జనసేన నాయకులు శ్రీ సాయి కృష్ణ పుట్టినరోజు రోజు సందర్భంగా ఒకటవ డివిజన్ కూటమి అభిమానుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాలుగొని పుట్టినరోజు ఘనంగా జరుపుకొన్నారు. ఈ పుట్టినరోజుకార్యక్రమం చక్రి, బోయ నగేష్ ఆదినారాయణ, చంద్ర మౌళి, జనార్దనరెడ్డి ఇతర కూటమి నాయకులుప్రతి ఒక్కరు సాయి కృష్ణ పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు.
ళి9:10 ్రావీ, 5/1/2026రి ఎష్ట్రఖ్రుస్త్రుతీఖుయబ జీఎఅ అవషం: జనసేన నాయకులు సాయికృష్ణ పుట్టినరోజుఅభిమానులు మధ్య ఘనంగా కేక్ కటింగ్. చక్రి